క్లుప్తంగా

రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి



చెక్కులు అందిస్తున్న చైర్మన్ నర్సయ్య

కోనరావుపేట: రైతుల అవసరాలు, ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాలు తోడ్పాటునందిస్తాయని సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ అన్నారు. కోనరావుపేట విండో పరిధిలోని 12 మంది రైతులకు రూ.62.5 లక్షల రుణాలను శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్‌విండో ద్వారా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైస్‌చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, డైరెక్టర్లు రమేశ్‌రెడ్డి, రాజు, మహేశ్వరి, అనిల్, భూపతిరెడ్డి, బ్యాంక్ మేనేజర్ రఘునాథ్‌శర్మ, సీఈవో కేశవులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూస్తాం

సాక్షి స్పందన

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామని వేములవాడ ఈవో వినోద్ తెలిపారు. ఆలయంలో తాగు నీటి తిప్పలు' అనే శీర్షికన శుక్రవారం సాక్షిలో వచ్చిన కథనానికి వేములవాడ ఆలయ అధికారులు స్పందించారు. మామిడిపల్లి ఆలయంలో భక్తులకు అవసరమైన ప్రదేశాల్లో నల్లాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయంలో ఇటీవల జరిగిన మాఘ అమావాస్య జాతర సందర్భంగా ఆలయ పరిసరాలో అదనంగా నల్లాలు ఏర్పాటుచేశామన్నారు. అదనంగా ఏర్పాటు చేసిన నల్లాలనే మూసివేసినట్లు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

వేములవాడఅర్బన్: వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ఆయుష్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో యోగాశిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యోగా శిక్షకుడు ఎలిగేటి కృష్ణ తెలిపారు. ఏరియా ఆస్పత్రిలో ఉదయం 7.45 గంటల నుంచి 8.45 గంటల వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. యోగా శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రైతులతో సమావేశం



ఇల్లంతకుంట: మండలంలోని గాలి పెల్లిలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2015–18 మధ్య ఎస్సీలు పొందిన వ్యవసాయ భూములను శుక్రవారం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు పరిశీలించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొందిన 26 మంది రైతులతో గ్రామ పంచాయతీలో సమావేశం నిర్వహించారు. పంటల వివరాలు, విద్యుత్ సమస్యపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేడు సంత్ సేవాలాల్ జయంతి



సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం

వీర్నపల్లి: గిరిజనుల ఆరాధ్యగురువు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను శనివారం నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు చేశారు. సేవాలాల్ గిరిజనుల బతుకుదెరువు కోసం పోరాడిన మహనీయుడు అని పలువురు గిరిజన నాయకులు గుర్తుచేసుకుంటున్నారు. పురాతనకాలంలో ప్రబలిన ఎన్నో వ్యాధులకు సంతసేవాలాల్ మందులు తయారు చేసి ప్రజలను కాపాడారు. సేవాలాల్ బోధనలను ఆదర్శంగా తీసుకుని తాము ముందుకెళ్తున్నామని పలువురు గిరిజన నాయకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతీ మంగళవారం బంజారాల ఇళ్లల్లో 'భోగ్ బండారో' నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎల్లారెడ్డిపేట: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపునకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇన్‌చార్జిలు శరత్‌రెడ్డి, కంచర్ల పర్శరాములు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నాయకులు మద్దుల పద్మారెడ్డి, సాయిలు, నంది నరేశ్, బందారపు లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

సిరిసిల్ల ఎడ్యుకేషన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి చిన్న బోనాల గురుకుల పాఠశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభచూపినట్లు ప్రిన్సిపల్ థెరిసా శు క్రవారం తెలిపారు. ఎంపీసీ భాగంలో సెకండియర్ చదువుతున్న భవ్య, కీర్తన ప్రతిభకనబర్చగా విద్యార్థులను నోడల్ ఆఫీసర్ ప్రత్యూష అభినందించారు.





మృత్యు మలుపులు..

ఎల్లారెడ్డిపేట: వెంకటాపూర్ శివారులో ఉన్న నాలుగు మలుపులు మృత్యు మలుపులుగా మారాయి. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదు. సిరిసిల్ల – కామారెడ్డి ప్రధాన రహదారిపై ఉన్న ఈ మలుపుల వద్ద కనీసం హెచ్చరిక బోర్డులను అధికారులు ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. నెల రోజుల క్రితం రెండు ప్రమాదాలు జరిగి ఇద్దరు మృతిచెందారు. ప్రమాదకరంగా ఉన్న మలుపులను తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి



ముస్తాబాద్ : మాట్లాడుతున్న అధికారి



బోయినపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీవో జయశీల

ముస్తాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల శిక్షణ అధికారులు సూచించారు. మండలకేంద్రంలోని రైతువేదికలో పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. పోలింగ్ ఏజెంట్లు, రిలీవర్లు, ఓటరు జాబితాలోని పేర్లు, అభ్యర్థుల వివరాలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ఎంపీడీవో బీరయ్య, ఎంఈవో రాజిరెడ్డి, సూపరింటెండెంట్ వినోద్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని ఇంపీరియల్ గార్డెన్‌లో ఎంపీడీవో కె.లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులకు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు ఎన్నికల నియమావళి గురించి వివరించారు. పీవోలు 76 మంది ఏపీవోలు 129 మంది పాల్గొన్నట్లు ఎంపీడీవో తెలిపారు. టీవోటీ బండి ఉపేందర్, ఎంపీవో మీర్జా అహ్మద్ అలీ బేగ్, సూపరింటెండెంట్ రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

కోనరావుపేట: స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ శిబిరంలో మాస్టర్ ట్రైనర్ శ్రీధర్ పీవో, ఏపీవోలకు ఎన్నికల విధానంపై అవగాహన కల్పించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల విధివిధానాలపై వివరించారు. ఇప్పటికే స్థానిక సంస్థలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆధ్వర్యంలో మొదటి విడత శిక్షణ పూర్తి చేసినట్లు ఎంపీడీవో శంకర్‌రెడ్డి తెలిపారు. మండల పంచాయతీ అధికారి ఆరిఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ విధులు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో భీమా జయశీల పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పీవో, ఏపీఓలకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీవో ఏ.శ్రీధర్, ఎంఈవో శ్రవణ్‌కుమార్, టీఓటీ బాల్‌రెడ్డి, పీఓ, ఏపీవో తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ అర్బన్: వేములవాడ అర్బన్ మండలం మారుపాక రైతు వేదికలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా పీవోస్, ఏపీవోస్ నిర్వహించే విధులను గురించి వివరించారు. మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీవో నజీర్ తదితరులు ఉన్నారు.

వేములవాడరూరల్: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనీలు అవగాహన కల్పించారు. మండలంలోని మర్రిపల్లి రైతు వేదికలో ఏపీవో, పీవోలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని రైతువేదికలో పీవో,ఏపీవోలకు జెడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలపై మాస్టర్ ట్రైనర్ సందీప్‌రెడ్డి శిక్షణ ఇచ్చారు. 92 మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎంఈవో సీహెచ్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవోలు సత్తయ్య, ఎండీ వాజీద్, ఎంఈవో కృష్ణహరి అన్నారు. రాచర్ల బొప్పాపూర్ రైతువేదిక సమావేశ మందిరంలో ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలకు చెందిన పీవో, ఏపీవోలకు రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సూపరింటెండెంట్ శ్రీనివాస్, టీఓటీ వెంకట్రాంరెడ్డి, రెండు మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పీవో, ఏపీవోలకు గంభీరావుపేట రైతువేదికలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సహకరించాలని ఎంపీడీవో రాజేందర్ కోరారు. శిక్షకులు రవికుమార్, మనోహరచారి పాల్గొన్నారు.

రిజర్వాయర్లు నిర్మించిన ఘనత బీఆర్‌ఎస్‌దే



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: కాళేశ్వరం, మల్కపేట రిజర్వాయర్లను నిర్మించిన ఘనత బీఆర్‌ఎస్‌దేనని, కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకోవడం విడ్డూరమని పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, జిల్లా ఉపాధ్యక్షుడు అందె సుభాష్ అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రైతులకు సాగునీరు అందించేందుకు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారన్నారు. రూ.550 కోట్లతో మల్కపేట రిజర్వాయర్‌ను నిర్మించి 22 కిలో మీటర్ల గ్రావిటీ ,12 కిలో మీటర్ల మేర టర్నల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు గుల్లపల్లి నర్సింహరెడ్డి, ఎడ్ల సందీప్, బందారపు బాల్‌రెడ్డి, సీత్యానాయక్, మీసం రాజం, ఎనగందుల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు అవగాహన

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని తాటివనంలో కాటమయ్య రక్షణ కిట్లపై శుక్రవారం గీత కార్మికులకు అవగాహన కల్పించారు. వంతడుపుల, ముస్కానిపేట, రహీంఖాన్‌పేట, ఇల్లంతకుంట, గ్రామాలకు చెందిన గత కార్మికులకు శిక్షకుడు జాగిరి ఆంజనేయులు గౌడ్, పొన్నం వెంకటేశంగౌడ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, శిక్షణ ఇచ్చారు. ఎక్సైజ్ సిబ్బంది నరేందర్, శ్రీనివాస్, గౌడసంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్యగౌడ్, ఆంజనేయులు గౌడ్, నాగుల చంద్రయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

తంగళ్లపల్లి: మండలంలోని మదీనా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి షబ్బే బారాత్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు ఎండీ హైదర్, అధ్యక్షుడు మహ్మద్ ఖాసీం, ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు మహ్మద్ హమీద్, ప్రధాన కార్యదర్శి గౌసొద్దీన్, ఉపాధ్యక్షుడు ఇమామ్, కోశాధికారి ఖలీద్, మౌలానా అక్రమ్ రాజా, సలీం, అజీమ్, నజీమ్, తంహీద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **సంజీవయ్యకు నివాళి**

ఎల్లారెడ్డిపేట: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య దళితులకు భూపంపిణీ చేసిన మహనీయుడు అని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు రొడ్డ రామచంద్రం కొనియాడారు. దామోదర సంజీవయ్య జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్‌లో మాలమహానాడు ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. మాలమహానాడు అడహక్ కమిటీ చైర్మన్ ఎడ్ల సందీప్, పార్టీ నర్సింలు, బండి కిష్టయ్య, సూర్యం, దేవదానం, డేవిడ్, మంత్రి రాజు, బాలనర్సు, జీడి శ్రీను, బంటు రాజు, దాసు, పెరమండ్ల రవి పాల్గొన్నారు.

● **ఇసుక ట్రాక్టర్ పట్టివేత**

ఇల్లంతకుంట: అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి గ్రామానికి చెందిన కాంపల్లి రవి (32) నర్సక్కపేట బిక్కవాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

● **చికిత్స పొందుతూ మృతి**

కోనరావుపేట: మండలంలోని బావుసాయిపేటకు చెందిన కొల్లాపురం వేణుమాధవ్ (38) అనే అర్చకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామానికి చెందిన వేణుమాదవ్ బండపల్లి, బావుసాయిపేట, రాజారాంపల్లి, కిష్టంపేట గ్రామాల్లో పౌరోహిత్యం చేస్తున్నాడు. ఈనెల 8న హైదరాబాద్‌లో జరిగిన ఓ శుభకార్యానికి పంతులుగా వెళ్లి కారులో వస్తుండగా గౌరారం సమీపంలో ప్రమాదానికి గురయ్యాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య వనజ, కుమారుడు రాంచరణ్ ఉన్నారు.

● **ద్విచక్రవాహనం చోరీ**

ఎల్లారెడ్డిపేట : మండలంలోని రాచర్లగొల్లపల్లికి చెందిన నిమ్మతుల మోహన్‌రెడ్డికి చెందిన ద్విచక్రవాహనాన్ని గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. మోహన్‌రెడ్డి రాత్రి తన ఇంటిముందు వాహనాన్ని పార్క్‌చేసి ఉంచగా ఉదయం చూసేసరికి వాహనం కనిపించలేదు. శుక్రవారం మోహన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

న్యాయవాదుల నిరసన



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

వేములవాడ: రంగారెడ్డి జిల్లా 9వ అడిషనల్ సెషన్స్ జడ్జిపై చెప్పు విసరడాన్ని నిరసిస్తూ వేములవాడ అడ్వకేట్లు కోర్టుగేటు ముందు శుక్రవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం మాట్లాడుతూ...న్యాయమూర్తులపై ఇలాంటి దాడులకు పాల్పడటం హేయమైన చర్య అన్నారు. ఇక్కడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజినికాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్‌గౌడ్, వేముల సుధాకర్ రెడ్డి, విద్యాసాగర్‌రావు, రేగుల దేవేందర్, పెంట రాజు, పిట్టల మనోహర్, గొంటి శంకర్, పిల్లి మధు, కట్కం జనార్దన్, మహేశ్, మాదాసు దేవయ్య, సుంకపాక నవీన్, అనిల్, సుమన్, శ్రీకాంత్ , మహేశ్, మమతా, పావని తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్ని సౌకర్యాలు

వేములవాడ: రాజన్నను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికార యంత్రాంగం కృషి చేస్తుందని ఈవో కొప్పుల వినోద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన ఆలయ అర్చకుల పూజల అనంతరం ఫ్యాన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఈ రాజేశ్, డీఈ మైపాల్‌రెడ్డి, ఏఈ రాంకిషన్‌రావు, పర్యవేక్షకులు వరి నర్సయ్య, ఆలయ సిబ్బంది ఉన్నారు.

ఆలయంలో కొండూరి పూజలు



పూజలు చేస్తున్న కొండూరు రవీందర్‌రావు

గంభీరావుపేట: మండలకేంద్రంలో రెడ్డి సేవాసం క్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మహంకాళి అమ్మవారి ఆలయాన్ని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు శుక్రవారం సందర్శించారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట సెస్ మండల డైరెక్టర్ గొరినేని నారాయణరావు, రెడ్డి సంఘం అధ్యక్షుడు ముత్యాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

తంగళ్లపల్లి: బీజేపీ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీదర్ రావు ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికీ తిరుగుతూ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ల అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, నాయకులు పోకల శ్రీనివాస్, సిలివేరి ప్రశాంత్, కన్నె అరుణ్, నాగుల శ్రీనివాస్, గణేశ్, మధు రెడ్డి, ఆశీర్వాద్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డీలు ఐక్యతతో మెలగాలి



ఎల్లారెడ్డిపేట: జిల్లాలోని రెడ్డీలు ఐక్యతతో ఉంటూ సమస్యల పరిష్కరించుకోవాలని జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రెడ్డి ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్(రేపా) ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడిని ఘనంగా సత్కరించారు. సమావేశంలో రేపా ప్రతినిధులు మోతే దేవిరెడ్డి, అల్లిరెడ్డి అమరేందర్ రెడ్డి, గుండాడి రాంరెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయిని భాస్కర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మల్లారెడ్డి, గుండాడి వెంకట్‌రెడ్డి, వంగ గిరిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజన్న భక్తురాలికి గాయాలు

వేములవాడ: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌కు చెందిన బుచ్చి ఎల్లవ్వ కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ రాజన్నను దర్శించుకునేందుకు శుక్రవారం ఆలయానికి వచ్చింది. మొక్కు చెల్లించే సమయంలో కోడె ఆమెను నెట్టివేయగా ఎల్లవ్వకు గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం అధికారులు ఏరియా ఆసుపత్రికి తరలించారు.



ముస్తాబాద్: ముస్తాబాద్ – సిద్దిపేట ప్రధాన రహదారిపై పెద్ద చెరువు ఒర్రెపై ఉన్న వంతెన ప్రమాదకరంగా ఉంది. వంతెన రక్షణ గోడలు బీటీరోడ్డుకు సమానంగా ఉండడంతో ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. రెండువైపులనుంచి వచ్చే వాహనాలు వేగంగా వెళ్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఏమాత్రం నిర్లక్ష్యంగా వాహనాలు నడిపినా ఒర్రెలో పడిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే పలువురు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వంతెన వద్ద రక్షణ గోడలను మరింత ఎత్తు పెంచాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : శాంతయ్య డీఈఈ, సెల్ నంబర్ : 9440818420

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి



కోనరావుపేట: మండలంలోని జై సేవాలాల్ భుక్యా రెడ్డితండా (వట్టిమల్ల)లో గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ పిరోజ్‌పాషా, నాయకులు చేపూరి గంగాధర్, శ్రీనివాస్, దాదె సత్తయ్య, ప్రకాశ్, అజీమ్, లైవ్ జిల్లా అధ్యక్షుడు నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎల్లప్పుడు సేవలందిస్తాం



పాలకవర్గాన్ని సన్మానిస్తున్న చైర్మన్ తిరుపతి రెడ్డి

వేములవాడ అర్బన్: ఐదేళ్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషిచేశామని, వేములవాడ ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, డైరెక్టర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్, డైరెక్టర్ల పదవికాలం ఐదేళ్ల పూర్తయిందని, రైతుల కోసం కృషి చేశామన్నారు. పాలకవర్గం ఏర్పడినప్పుడు రూ. 11 కోట్ల వ్యాపారాలు ఉండగా, ఐదేళ్లలో రూ.37 కోట్ల వ్యాపారాలు పెంచామన్నారు. రైతుల కోసం గోదాంల నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. మరికొన్ని భవనాలు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. రైతులకు ఎళ్లవేళలా సేవలందిస్తామన్నారు. కార్యక్రమంలో సీఈవో లక్ష్మణ్, వైస్ చైర్మన్ లక్ష్మీ కాంతారావు, డైరెక్టర్లు తోట రాజు, ఏరువ జేసింతా, కొండ వెంకటేశం, చెర్ల అమృత, దొబ్బల మల్లేశం, నల్ల సంజీవరెడ్డి, రొక్కం లచ్చిరెడ్డి, ఉత్కూరి సురేందర్ రెడ్డి, గుగులోతు భూలవ్వ, దొంతగోని రాజయ్య గౌడ్, చిందం రమేశ్, తదితరులున్నారు.

వాహనాల తనిఖీ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రం శివారులో శుక్రవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా కార్లకు అతికించిన కూలింగ్ పేపర్లను పోలీసులు తొలగించారు. సరైనా వాహన పత్రాలు లేని 13 వాహనాలకు జరిమానాలు విధించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న నలుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకెళ్లడం ఖాయమన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆహ్లాదం.. పచ్చదనం



వేములవాడ: వేములవాడ ప్రభుత్వ పాఠశాల ఆహ్లాదంతోపాటు పచ్చదనం పరుచుకుంది. పాఠశాలలో చదువుతున్న 150 మంది బాలికలు, 170 మంది బాలురు తమ అధ్యాపక బృందం సహకారంతో పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటున్నారు. పచ్చదనం నిండుకునేలా ఆవరణలో మొక్కలు నాటారు. నిత్యం శ్రమదానం చేస్తూ మొక్కలను సంరక్షిస్తున్నారు. ఖాళీ సమయంలో విద్యార్థులంతా మొక్కలు ఎండిపోకుండా నీరు పోస్తున్నారు. హెచ్‌ఎం పి. రాజతర్నం, పీడీ హమీద్ వీటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధచూపుతున్నారు.

గీత కార్మికుడికి గాయాలు

ఇల్లంతకుంట: తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలయ్యాయి. ముస్కానిపేటకు చెందిన సార శ్రీనివాస్ గౌడ్ (50) శుక్రవారం కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా కింద పడిపోయాడు. తీవ్రగాయాలు కాగా చికిత్స నిమి త్తం కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు.